క్లుప్తంగా

సన్మానం


హనుమాన్‌జీని సన్మానిస్తున్న ట్రస్టు సభ్యులు

దేవరుప్పుల : మండలంలోని సీతారాంపురం గ్రామానికి చెందిన కాంటారీ హనుమాన్‌జీ ఇటీవల డాక్టరేట్ పొందడంపై హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక హెల్త్ అండ్ ఎడ్యుకేషనల్ ట్రస్టు ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ట్రస్టు చైర్మన్ అంబటి యాకయ్య మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో ఆరోగ్య సంక్షేమ పరిరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో సతీష్, ఆవుల రాజు, బాషిపాక సుధాకర్, దొడ్డి రమేష్, పుప్పాల సోమేశ్వర్, పోరండ్ల మహేందర్,బస్వ నాగరాజు, శివ పాల్గొన్నారు.

పల్లగుట్టకు చెందిన జీడీ రమేశ్‌కు..


రమేశ్‌ను సన్మానిస్తున్న మిత్రులు

చిల్పూరు : మండలంలోని పల్లగుట్టకు చెందిన జీడీ రమేశ్ ఇటీవల పీహెచ్‌డీ పట్టా పొందాడు. ఈసందర్భంగా ఆదివారం గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మిత్రులు డాక్టర్ చిర్ర సుమన్‌గౌడ్, బాల్నె శ్రీనివాస్, నాగరాజు, అమరేందర్, పరమేష్, మంద కుమార్ తదితరులు రమేశ్‌ను సన్మానించారు.

వాసంతికి రజక సంఘం ఆధ్వర్యంలో..


వాసంతిని సన్మానిస్తున్న రజక సంఘం నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్ : డివిజన్ కేంద్రానికి చెందిన పొన్న వాసంతి ఇటీవల ఇరిగేషన్ ఏఈగా ఉద్యోగం సాధించగా ఘన్‌పూర్ రజక సంఘం ఆధ్వర్యంలో ఆమెను ఆదివారం ఘనంగా సన్మానించారు. రజక సామాజిక వర్గం నుంచి ఏఈగా ఉద్యోగం సాధించడం సంతోషకరమని, వాసంతిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకుని కష్టపడి చదవాలన్నారు. రజక సంఘం నాయకులు పొన్న ఉపేందర్, సత్యనారాయణ, భిక్షపతి, రవి, రమేష్, రాజేశ్వర్, శేఖర్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు


శ్రవణ్‌కుమార్‌ను సన్మానిస్తున్న సీఐ

కొడకండ్ల : పట్టుదలతో ముందడుగు వేస్తే ఏదైనా సాధ్యమని పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. కొడకండ్ల పీఎస్‌లో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న జలగం కనకస్వామి కుమారుడు శ్రవణ్‌కుమార్ సివిల్ ఎస్సైగా ఎంపికై శిక్షణ పూర్తి చేసుకొని వరంగల్ కమిషనరేట్‌కు నియామకం కాగా ఆదివారం పీఎస్‌లో సీఐ సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై రాజు తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ

బచ్చన్నపేట : మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామంలో మల్లన్న గుడి నిర్మాణానికి శనివారం భూమి పూజ చేశారు. యాదవుల కుల దైవమైన మల్లన్న గుడిని నిర్మాణానికి ముగ్గు పోశారు. జంగిటి విద్యానాథ్ గిద్దెల రమేష్, బైరి బాలమణి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

కమిటీ ఎన్నిక

కొడకండ్ల : మండల కేంద్రంలో నాగులమ్మ ఆలయ పరిరక్షణ కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షుడిగా కోటేశ్వర్, అధ్యక్షుడిగా మసురం మనోహర్, ఉపాధ్యక్షులుగా వెంకటనారాయణ, దూలం సతీష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శులుగా శింగరం రతన్‌కుమార్, గోదుమల ప్రసాద్‌రావు, శింగరం మనోజ్ కుమార్, కోశాధికారిగా దామెర రమేష్, కార్యవర్గ సభ్యులుగా నేతి ఉపేందర్, బోయిని పర్శరాం, ఎల్లంల రవి, పసునూరి ఏకాంబ్రం ఎన్నికయ్యారు.

కొమ్మూరిని కలిసిన నాయకులు


ప్రతాప్‌రెడ్డితో కాంగ్రెస్ పార్టీ నాయకులు

బచ్చన్నపేట : కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డిని కలిసి దసరా శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం జనగామలోని ఆయన నివాసంలో జమ్మి పెట్టి, శాలువాలతో సత్కరించారు. నాయకులు నల్లగొని బాలకిషన్‌గౌడ్, కోడూరి మహాత్మాచారి, చెరుకూరి శ్రీనివాస్, మోహిన్ రెడ్డి, కంటెం కర్ణాకర్ పలువురు ఉన్నారు.

జఫర్‌గఢ్: పూజలో పాల్గొన్న ఎస్సై, పోలీస్ సిబ్బంది



నర్మెట: దసరా వేడుకల్లో ప్రజలతో ఎస్సై నగేష్



పాలకుర్తి టౌన్: పోలీస్ స్టేషన్‌లో ఆయుధ పూజ చేస్తున్న సీఐ, ఎస్సై



దేవరుప్పుల: శమీ పూజ చేస్తున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి



ఊరూరా విజయదశమి వేడుకలు

విజయదశమి వేడుకలను జిల్లావ్యాప్తంగా శనివారం ఊరూరా ఘనంగా నిర్వహించుకున్నారు. సంప్రదాయ ప్రకారం బొడ్రాయి వద్ద వేద మంత్రాల నడుమ సొరకాయలు కోసి పూజలు చేశారు. అనంతరం ఆయా పోలీస్ స్టేషన్‌లలో సీఐలు, ఎస్సైలు, సిబ్బందితో కలిసి ఆయుధ పూజలు చేపట్టారు. తర్వాత శమీ వృక్షానికి పూజలు చేసి పాలపిట్టను సందర్శించారు. దుర్గామాత దర్శించుకుని జమ్మి పత్రి సమర్పించి రావణవధ నిర్వహించారు. - సాక్షి నెట్‌వర్క్


బచ్చన్నపేట: బండనాగారంలో జమ్మి చెట్టుకు పూజలు చేస్తున్న గ్రామస్తులు


కొడకండ్ల: లక్ష్మక్కపల్లి సీతారామాంజనేయ స్వామి ఆలయంలో జమ్మి పూజ


జనగామ: పాతబీటు బజారులో..

జనగామ: వాసవీ కన్యకాపరమేశ్వరి శ్రీరామచంద్రస్వామి ఆలయంలో జమ్మిపూజలు


జనగామ: గీతాశ్రమంలో రావణాసురుడి ప్రతిమకు నిప్పు అంటిస్తున్న ఎమ్మెల్యే పల్లా


స్టేషన్‌ఘన్‌పూర్: ఆయుధ పూజలో సీఐ తదితరులు


జనగామ: రామలింగేశ్వర స్వామి ఆలయంలో..


రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో..


చిల్పూరు: పల్లగుట్టలో శమీ పూజ


దేవరుప్పుల: పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై సృజన్‌కుమార్


నర్మెట పోలీస్ స్టేషన్‌లో సీఐ అబ్బయ్య, ఎస్సై నగేష్


జనగామ: పోలీస్ స్టేషన్‌లో ఆయుధపూజ చేస్తున్న డీసీపీ, పక్కన ఏసీపీ, సీఐ, ఎస్సైలు


బచ్చన్నపేట: పోలీస్ స్టేషన్‌లో ఎస్సై హమీద్


స్టేషన్‌ఘన్‌పూర్: విశ్వనాథపురంలో రావణవధ


పాలకుర్తి టౌన్: శ్రీసోమేశ్వర ఆలయంలో..


చిల్పూరులో దసరా ఉత్సవాల్లో పాల్గొన్న ఎస్సై


నర్మెటలోని కచ్చీరు వద్ద పూజలు


బచ్చన్నపేట: కేసిరెడ్డిపల్లిలో రావణ విగ్రహం వద్ద..


జఫర్‌గఢ్‌లో జమ్మిచెట్టు వద్ద గ్రామస్తులు

చెడుపై విజయమే దసరా

● ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

కొడకండ్ల : చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా దసరా వేడుకలు జరుపుకుంటారని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని బొడ్రాయి వద్ద నిర్వహించిన దసరా వేడుకల్లో ప్రముఖ వైద్యులు హనుమాండ్ల రాజేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే జమ్మి పూజలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విజయదశమి ప్రతి ఇంటా సకల విజయాలు సిద్ధింపజేయాలని కోరారు. సురేష్‌నాయక్, రాజేష్‌నాయక్, నాగరాజు, యాకయ్య, మధుసూదన్, మనోహర్, రమేష్, క్రాంతికుమార్, హరగోపాల్‌గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.


జమ్మిపూజ చేస్తున్న ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి

క్రైం కార్నర్

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

లింగాలఘణపురం : మండలంలోని జనగామ–సూర్యాపేట రోడ్డులో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదాల్లో నవాబుపేటకు చెందిన గుండ్లపల్లి వెంకటేశ్, వడిచర్లకు చెందిన గుండు పాండు తీవ్రంగా గాయపడ్డారు. గుండ్లపల్లి వెంకటేశ్ జనగామ నుంచి నవాబుపేటకు వెళ్తుండగా నెల్లుట్ల వద్ద డివైడర్‌ను ఢీకొని తీవ్రంగా గాయపడగా హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. అదేవిధంగా గుండు పాండు ద్విచక్రవాహనంపై వడిచర్లకు వెళ్తుండగా కారు ఢీకొని గాయపడగా రెండు కాళ్లు విరిగాయి.

గుండెపోటుతో వాటర్‌మన్ మృతి

రఘునాథపల్లి : కోమల్లకు చెందిన వాటర్‌మన్ కొత్తపల్లి కృష్ణమూర్తి (54) గుండెపోటుతో ఆదివారం మృతిచెందాడు. కృష్ణమూర్తి నిద్రలో నుంచి లేచి కుటుంబ సభ్యులకు ఛాతిలో నొప్పి వస్తుందని తెలిపి ఒక్కసారిగా కుప్పకూలాడు. అందరితో కలివిడిగా ఉండే కృష్ణమూర్తి మృతి పట్ల గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

కృష్ణమూర్తి (ఫైల్)

మతిస్థిమితం లేని వ్యక్తి..

రఘునాథపల్లి : మతిస్థిమితం లేని ఓ వ్యక్తి ఆహారం లేక మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలోని తహసీల్ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం స్టేషన్‌ఘన్‌పూర్ మండలం తాటికొండ గ్రామానికి చెందిన ముక్కముల రాజు (47) పన్నెండేళ్ల క్రితం మతిస్థిమితం కోల్పోయాడు. ఆహారం లేక నీరసించి జాతీయ రహదారిలోని తహసీల్ కార్యాలయం సమీపంలోని సర్వీస్ రోడ్డు డ్రెయినేజీపై పడుకున్నాడు. అపస్మారక స్థితిలోకి వెళ్లి మృతి చెందాడు. పోలీసులు గుర్తించి బాధిత కుటుంబ సభ్యులకు సమాచారమందించారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై డి నరేష్ తెలిపారు.

కూనూర్‌లో వ్యక్తిపై కత్తితో దాడి

జఫర్‌గఢ్ : మండలంలోని కూనూర్‌లో దసరా సందర్భంగా శనివారం సాయంత్రం రావణ వధను తిలకిస్తున్న శ్యామల రంజిత్‌పై పాత కక్షల కారణంతో దాడి చేశారు. అదే గ్రామానికి చెందిన ముక్కెర గణేష్, కందుల శివకుమార్, ఇల్లందుల రాజేష్ సహకారంతో రంజిత్‌ను కత్తితో పొడిచారు. దీంతో తీవ్రంగా గాయపడిన రంజిత్‌ను చికిత్స నిమిత్తం ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. బాధితుడి తల్లి సరస్వతి ఫిర్యాదు మేరకు బాధ్యులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై రామ్‌చరణ్ తెలిపారు.

దాడి చేసిన వారిపై కేసు నమోదు

బచ్చన్నపేట : మండలంలోని ఆలింపూర్‌లో రాగీరు రమేష్‌పై దాడి చేసిన కేసులో పలువురిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్‌కే హమీద్ తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ గ్రామంలో దుర్గామాత నిమజ్జన కార్యక్రమంలో బచ్చన్నపేటకు చెందినవారు దాడి చేశారని అన్నారు. అలాగే దబ్బగుంటపల్లిలో నలుగురిపై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేసినట్లు ఎస్సై హమీద్ తెలిపారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

దేవరుప్పుల : మండలంలోని పెద్దమడూరుకు చెందిన బీఆర్ఎస్ నాయకుడు బెజుగం సోమయ్య ఆదివారం మృతి చెందాడు. కాగా సోమయ్య మృతదేహానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

తొర్రూరు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిని మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాములు ఆధ్వర్యంలో ఆ దివారం ఆయా గ్రామాల అధ్యక్షులు కలిసి పరామర్శించారు.

లింగంపల్లిలో..

చిల్పూరు : మండలంలోని లింగంపల్లికి చెందిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త మట్ట రాజయ్య ఇటీవల గాయపడి హనుమకొండలోని ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఆదివారం ఆస్పత్రికి వెళ్లి రాజయ్యను పరామర్శించారు.


దేవరుప్పుల: ఝాన్సీరెడ్డిని పరామర్శిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

నివాళి

బచ్చన్నపేట : మండలంలోని కొడవటూర్‌కు చెందిన గంగం రాంరెడ్డి ప్రథమ వర్ధంతికి ఎమ్మెల్సీ పోచంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఆదివారం రాంరెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వీరి వెంట కుటుంబ సభ్యులు మహేష్‌రెడ్డి, సురేష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పులిగిళ్ల పూర్ణచందర్, నాయకులు కృష్ణంరాజు పాల్గొన్నారు.

వైభవంగా దుర్గామాత విగ్రహాల నిమజ్జనం


బచ్చన్నపేట: పూజలు చేస్తున్న గ్రామస్తులు


చిల్పూరు: వారకల్యాణంలో పాల్గొన్న భక్తులు


స్టేషన్‌ఘన్‌పూర్: అమ్మవారికి పూజ చేస్తున్న రాజయ్య తదితరులు


జఫర్‌గఢ్‌లో దుర్గామాత శోభాయాత్ర నిర్వహిస్తున్న గ్రామస్తులు, భక్తులు


జనగామ: గుండ్లగడ్డలో..

దేవరుప్పుల : దేవీ నవరాత్రోత్సవాల ముగింపు సందర్భంగా పలు గ్రామాల్లో దుర్గామాత విగ్రహాలను పురవీధుల్లో ఊరేగించి శనివారం రాత్రి గ్రామ శివారు చెరువుల్లో వైభవంగా నిమజ్జనం చేశారు. కడవెండిలో సంస్కార్ యూత్, పెద్దమడూరులో దుర్గామాత ఉత్సవ కమిటీ, కోలుకొండ శివాలయంలో, సింగరాజుపల్లిలో నిర్వాహకుల ఆధ్వర్యంలో భజన మండలి కోలాటాల మధ్య ఊరేగింపుగా వెళ్లి నిమజ్జనం చేశారు. కామారెడ్డిగూడెంలో చండీపీఠం వ్యవస్థాపకుడు అవసరాల ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో దుర్గామాత ఉత్సవాలు ముగింపు చేశారు.

బచ్చన్నపేట /నర్మెట: ఆయా మండలాల్లోని పలు గ్రామాల్లో నెలకొల్పిన దుర్గామాత విగ్రహాలను శనివారం రాత్రి నిమజ్జనం చేశారు.

అమ్మవారికి ఘనంగా పూజలు

స్టేషన్‌ఘన్‌పూర్ : స్టేషన్‌ఘన్‌పూర్‌తో పాటు శివునిపల్లి, తాటికొండ గ్రామాల్లో దేవీ శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శని, ఆదివారం ఉత్సవ కమిటీల ఆధ్వర్యంలో అమ్మవారికి ఘనంగా పూజలు నిర్వహించారు. ఘన్‌పూర్‌లోని ఎల్లమ్మ గుడి వద్ద నిర్వహించిన పూజలో మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేపట్టారు. కార్యక్రమంలో పూజారి శేఖర్‌శర్మ, కమిటీ బాధ్యులు గడ్డం క్రిష్ణమూర్తి, గను కార్తీక్, వేళ్ళ సురేందర్, రంజిత్, ఉమాశంకర్, విష్ణు, బంగ్లా శ్రీను, నాగరాజు, తరుణ్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

చిల్పూరు ఆలయంలో దసరా ఉత్సవాలు, వారకల్యాణం

చిల్పూరు : బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ దసరా ఉత్సవాలు, వైభవంగా వార కల్యాణం నిర్వహించారు. ఆలయ ఇన్‌చార్జ్ ఈఓ మోహన్‌బాబు ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ముత్తినేని కనకమహాలక్ష్మి–వెంకటేశ్వర్లు, ముత్తినేని చంద్రశేఖర్, కటికనేని ప్రవీణ్, పేరిణి లక్ష్మణ్ రావు–ప్రభావతి దేవి దంపతులు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో పొట్లపల్లి శ్రీధర్‌రావు–కిరణ్మయి, సంగోజు మోహనాచారి––శంకరలక్ష్మి, గుళ్లపల్లి శ్రీనివాస్–భవాని, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, వీరన్న, మల్లికార్జున్, లక్ష్మి, వసంత, స్వరూప, మహేష్, హరిశంకర్,రాజేష్, విశాల్, శేఖర్, అజయ్, రాములు పాల్గొన్నారు.

జఫర్‌గఢ్ : మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో ఏర్పాటు చేసిన దుర్గామాత నిమజ్జనం వేడుకలను అంగరంగ వైభవంగా ఆదివారం ఘనంగా నిర్వహించారు. దుర్గామత కమిటీ ఆధ్వర్యంలో దుర్గామతకు తొమ్మిది రోజుల పాటు అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. చివరి రోజున దుర్గామతను నిమజ్జనం చేసేందుకు ఉదయం నుంచి ప్రత్యేక పూజలు నిర్వహించారు.


నర్మెటలో..


చిల్పూరుగుట్ట వద్ద..


జనగామ: శ్రీవిల్లాస్ కాలనీలో అమ్మవారిని నిమజ్జనానికి తరలిస్తున్న భక్తులు


దేవరుప్పుల: కడవెండిలో దుర్గామాత ఊరేగింపు

‘సహాయ సహకారాలు అందిస్తా’

చిల్పూరు : యువత చేపట్టే మంచి కార్యక్రమాలకు తన వంతు సహాయ సహకారాలు అందిస్తానని ఎస్సై సిరిపురం నవీన్‌కుమార్ అన్నారు. మండలంలోని పల్లగుట్టలో దివంగత పొట్లపల్లి చక్రధర్‌రావు స్మారక గ్రామ స్థాయి క్రికెట్ పోటీల ముగింపు బహుమతుల ప్రదానం ఆదివారం క్రీడల నిర్వాహకులు పొ ట్లపల్లి శ్రీధర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పీ ఏసీఎస్ వైస్ చైర్మన్ చిర్ర నాగరాజు, పంచాయతీ కార్యదర్శి బాపునా యక్, కారోబార్ వెంకట్రాజం, జీడి ఆనందం, బొట్టు చేరాలు, కొంతం బాబన్న, రత్నాకర్‌రెడ్డి, జీడి జాన్, జీడి రమేష్, చిర్ర సుమన్, కేశోజు నిరంజన్, అశోక్‌పాల్, దార ఏసోబు, సతీష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



సాయిబాబా మరణం విప్లవోద్యమాలకు తీరని లోటు

పాలకుర్తి టౌన్: ఢిల్లీ యూనివర్సిటీ మాజీ ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా మరణం భారత విప్లవోద్యమాలకు, అణగారిన ప్రజానీకానికి తీరని లోటని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి గుమ్మడిరాజుల సాంబయ్య అన్నారు. ఆదివారం పాలకుర్తి మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలోని సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహం వద్ద ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాంబయ్య మాట్లాడుతూ సాయిబాబా జీవిత కాలం అణగారిన ప్రజల హక్కులు, ప్రజాసమస్యలను తన కలం ద్వారా విద్యార్థి లోకానికి జీవిత పాఠాలు నేర్పిన గొప్ప వ్యక్తి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు తాళ్లపెల్లి మల్లయ్య, జీడి సోమయ్య, కొనుకటి కళింగరాజు, మోత్కుపల్లి విజయ్, తుర్పాటి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

